తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
బుధవారం
21 ఆగస్ట్ 2024

# తమ్ముడి చెరువు కబ్జాలను తొలగించండి

## 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్‌కు కసిరెడ్డి వినతి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిష్కృతమైన తర్వాత తెలంగాణ రాష్ట్రం నిలువు దోపిడీకి గురైందని, తెలంగాణ సంపద మొత్తం రాజకీయ ముసుగులు ధరించిన బందిపోట్ల పాలయ్యిందని... 'హైడ్రా' లాంటి స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థద్వారా జరిగిన నష్టాన్ని కొంతమేర పూడ్చుకునే అవకాశం లభిస్తుందన్న నమ్మకం కలుగుతుందని జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్ కె.వి రంగనాధ్ ను ఆయన మంగళవారం కలుసుకొని మాదాపూర్ డివిజన్ పార్టీ హైటెక్ సిటీ వద్దగల 'ఎన్' కన్వెన్షన్ పేరుతో ఓ సినీ నటుడు(అక్కినేని నాగార్జున) తమ్ముడి చెరువు ఎఫ్టిఎల్ పరిధిని యదేచ్ఛగా కబ్జా చేసుకోవడం జరిగిందని, తన వద్ద ఉన్న పూర్తి ఆధారాలను కమిషనర్ రంగనాథ్ కు అందజేస్తూ కబ్జా విషయంలో తన చిత్తశుద్ధిని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ్ముడి చెరువు విస్తీర్ణం, ఎఫ్టిఎల్ పరిధి, బఫర్ జోన్ ప్రాంతాన్ని కమిషనర్ కు వివరించిన కసిరెడ్డి సినీ నటుడు కబ్జా చేసిన మూడు ఎకరాల 30 గుంటల భూమికి సంబంధించిన సమగ్ర వివరాలను అందజేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కసిరెడ్డి మాట్లాడుతూ దాదాపు 13 వందల బలిదానాలను సమర్పించి ఆ బలిదానాల పునాదుల మీద ఏర్పాటు చేసుకున్న తెలంగాణలో గజదొంగలు, బందిపోట్లు, బీహార్ రాబందులు చేరి 3లక్షల ఎకరాల భూమిని దిగమింగడం జరిగిందని, గత పది సంవత్సరాలుగా శేర్లింగంపల్లి పరిధిలో భూ పరిరక్షణకై చెయ్యని ప్రయత్నం, కలవని ప్రభుత్వ పెద్దలు లేరని... అయితే గత పాలకులే భూ కబ్జాదారులని తెలిసి తాను ఆవేదన చెందడం తప్ప మరి ఏమీ చేయలేకపోయానన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా మంచి జరిగిందంటే అది ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన హైడ్రా సంస్థ ఏర్పాటేనని, గత 12 రోజులుగా నగరంలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ప్రజల అభిమానాన్ని చురగొందన్నారు. అదే నమ్మకంతో తాను హైడ్రా కమిషనర్ను కలిసి తమ్మిడి చెరువు కబ్జా వివరాలను అందజేయడం జరిగిందని, దీనిని కమిషనర్ పరిష్కరించగలిగితే శేరిలింగంపల్లి పరిధిలో కబ్జాకు గురైన వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆధారాలతో సహా అందించడానికి, కమిషనర్ తో కలిసి పనిచేయడానికి సైతం తాను వెనకాడేది లేదని తేల్చి చెప్పారు. దీనికి కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించడం జరిగిందని, ఆయన భూ పరిరక్షణకు తప్పకుండా చర్యలను చేపట్టగలరని విశ్వాసం కలిగిందన్నారు.

# బీజాపూర్ రహదారి విస్తరణలో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని వినతి



**చేవెళ్ల, ఆగస్టు 20 (జనంసాక్షి)** బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలంటూ బాధితులు మంగళవారం చేవెళ్ల ఆర్డిఓ సాయిరాం కలిసి వినతిపత్రం ఇచ్చారు. సర్వేనెంబర్ 89,90లలో 2016లో లక్ష్మీ నగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నట్లు పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ పరిహారం మాత్రం అందలేదన్నారు. ఏడేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు రాజశేఖర్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# మరో ఐదు రోజులు భారీ వర్షాలు

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎల్ఆర్ఎస్ ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**






**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 20 (జనం సాక్షి):** మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భారీ, అతి భారీ వర్షాలు, ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్ , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రానున్న ఐదు రోజుల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, జిల్లా అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 (లేదా) 24వ తేదీలలో జిల్లా స్థాయిలో మేథావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో కన్సల్టేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి, సరైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగమంతా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పై ఆర్ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ నెల 23వ తేదిన మేథావులు, తహసీల్దార్ లు, ఆర్డీఓలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్ట్ పై కన్సల్టేషన్ వర్క్ షాప్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ధరణి దరఖాస్తుల్లో వివిధ మాడ్యూల్స్ (డేటా కరెక్షన్స్, సక్సెషన్, మ్యుటేషన్, టీఎం 33) లలో పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వికారాబాద్ ,తాండూర్ ఆర్డిఓలు వాసు చంద్ర,శ్రీనివాష్ ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ సంజీవ రెడ్డి, ఇరిగేషన్ ఇ ఇ సుందర్, మాధవి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎయిర్‌పోర్టులో అభయ్ పాటిల్‌కి స్వాగతం



**రాజేంద్రనగర్, ఆగస్టు20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర భాజపా ఇన్చార్జి గా నియమితులైన అభయ్ పాటిల్ తొలిసారిగా హైదరాబాద్ లోని శంషాబాద్ కు విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఏర్ పోర్ట్ లో ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించిన భాజపా నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోటోకాల్ సహ ఇంఛార్జి మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఎం. కొమరయ్య ప్రోటోకాల్ సహ ఇంఛార్జి భాస్కర్ పాల్గొన్నారు.

కల్తీ కల్లు తాగి పదిమందికి అస్వస్థత 2

# కోల్‌కతా వైద్యురాలి అత్యాచార ఘటనలో మేయర్ నిరసన

**రాజేంద్రనగర్,ఆగస్టు20(జనంసాక్షి) :** కోల్కత్తా ఆర్జికర్ కళాశాలలో పీజీ వైద్యురాలు అత్యాచారం ఘటనకు వ్యతిరేకంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మెప్మా, ఆశ వర్కర్లు, వివిధ కళాశాల విద్యార్థులు, కాలనీవాసులతో కలిసి బ్యానర్ చేత్తో పట్టుకొని ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రాణాల్ని కాపాడే వైద్యురాలిపై జరిగిన అమానుష ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వాపోయారు.నిర్భయ లాంటి చట్టాలు ఎన్ని వచ్చిన నిందితులకు కఠిన చట్టాలు విధించాలని, వైద్యురాలికి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని,ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా నిందితులకు ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.




# యువత రాజకీయాల్లోకి రావాలి

**యూత్ కాంగ్రెస్ సభ్యత నమోదు ప్రక్రియ.**

**యూత్ కాంగ్రెస్ నాయకులు అమేర్ అబ్దులా**




**తాండూరు అగస్టు 20(జనంసాక్షి) :**

యువత రాజకీయాల్లోకి రావాలని యూత్ కాంగ్రెస్ నాయకులు అమేర్ అబ్దులా పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు పలు పోస్టులకు నియోజకవర్గం నుంచి కూడా పలువురు పోటి పడుతున్నారు. దీనికి గాను పోటీ లో ఉన్న అభ్యర్థులు యూత్ కాంగ్రెస్ మెంబెర్ షిప్ ప్రక్రియ ఆన్ లైన్ లో చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ సభ్యత నమోదు ప్రక్రియలో తాండూర్ నియోజకవర్గం నుంచి స్టేట్ జనరల్ సెక్రటరీ అమేర్ అబ్దులా, అసెంబ్లీ ప్రెసెడెంట్ గా తుపాకుల అనిల్ కుమార్ తో పాటు మండలాలకు పలువురు పోటిలో ఉన్నారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సభ్యత నమోదు ప్రక్రియపై సమావేశం ఏర్పాటు చేసి సభ్యత నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు స్నేహపూర్వకమైన వాతావరణంలో సభ్యత్వం చేయాలని, గ్రామాలలో ఉన్న యువత కూడా అందరూ సభ్యతా నమెదు కు సహాకరించాలని కోరారు,యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్ష ఉన్నవారికి యూత్ కాంగ్రెస్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అమేర్ అబ్దులా, అనీల్, తాండూర్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసెడెంట్ జగదీష్, లోకేష్, సూరి,నరేష్, శ్రీహరి, మాణిక్యం తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చిత్రంపురిలో అక్రమ విల్లాల నిర్మాణాలు కూల్చివేతలు

**రాజేంద్రనగర్, ఆగస్టు20(జనం సాక్షి) :** నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనైనా కూల్చివేస్తామని కమిషనర్ ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా కమిషనర్ ఆదేశాలతో టిపిఓ సంతోష్ సింగ్ రంగంలో కి దిగి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాల స్లాబ్ లను కూల్చివేతలు చేపట్టిన విషయం తెలిసిందే మంగళవారం తాజాగా చిత్రపురి కాలనీలో అక్రమంగా వెలిసిన విల్లాలపై కోరడ ఝళిపించిన మున్సిపాలిటీ అధికారులు. చిత్రపురీ లో అక్రమ విల్లాల నిర్మాణాలను భారీ పోలీసుల మధ్య భారీ జెసిబి సహాయం తో నేలమట్టం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన విల్లాలను గత సంవత్సరం కూడ నోటీసులు అంటించినా కూడా



నిర్లక్ష్యంగా వ్యవహరించి తిరిగి నిర్మించారని అట్టి నిర్మాణాలను కూల్చి వేశామని టిపిఓ వెల్లడించారు. కూల్చివేతలు చేస్తున్న క్రమంలో అధికారులకు సొసైటీ సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. టిపిఓ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎంతటి బడా బాబులైనా అక్రమ నిర్మాణాల పై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాప్రా డివిజన్ లో పర్యటన**




**కాప్రా, ఆగస్టు 20 (జనంసాక్షి) :** భారీ వర్షాల కారణంగా కాప్రా డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదు అని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు ,యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలి. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలి అని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి పదిమందికి అస్వస్థత

**ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు**





**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 20 (జనం సాక్షి):** కల్తీ కల్లు తాగి పది మంది వ్యక్తులు ఆస్పత్రి పాలయ్యారు ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పిరంపల్లి గ్రామంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పిరంపల్లి గ్రామంలోని ఒక కల్లు దుకాణంలో కొందరు వ్యక్తులు కల్తీ కల్లు తాగారు తర్వాత వీరికి వాంతులు విరోచనాలు అయ్యాయి వాంతు విరోచనాలు కారణంగా వారంతా తీవ్ర అస్వస్థకు గురయ్యారు పరిస్థితి సీరియస్ గా ఉండడంతో కొందరిని నగరంలోని పెద్ద ఆస్పత్రికి తరలించగా మరికొందరు వికారాబాద్ లోని మిషన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు వీరి పరిస్థితి కొంతమేరకు నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది కానీ వాంతులు విరేచనాలు తగ్గలేదు దీంతో వారి పరిస్థితి సీరియస్ గా మారింది ఒక్కరోజు గడిస్తే కానీ చెప్పలేమని డాక్టర్లు అంటున్నట్లు తెలుస్తోంది కాగా గత వారం రోజులుగా జిల్లాలోని కొన్ని మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి కల్లు కాంట్రాక్టర్లు కలుషితమైన నీరు తో కృత్రిమమైన కల్తీ కల్లును తయారుచేసి అమ్ముతున్న కారణంగానే వారంత సేవించి అస్వస్థకు గురైనట్లు తెలుస్తోంది వర్షాకాలంలో కూడా ఎక్సైజ్ శాఖ కల్లు తయారు చేసే డిపోలపై అ జ్యమహిషి పెట్టకపోవడం గమనార్హం.



# మంచినీటి సమస్యను పరిష్కరించండి

**మున్సిపల్ అధికారులకు వినతిపత్రం.. బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం**

**తాండూరు ఆగస్టు 20 (జనంసాక్షి) :** పట్టణంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు బిజెపి పట్టణ శాఖ తరపున వినతిపత్రం అందజేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కాలునీటి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు అనంతరం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేనందున ఏఈకి నీటి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ పట్టణంలో గత పది రోజులుగా మంచినీటి సరఫరా సమస్య తలెత్తి తాండూరు పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా నిర్వహించే శ్రావణమాసం ఎన్నో పండుగలు ఎన్నో వ్రతాలు పూజలు ఉంటాయి. కాబట్టి మంచినీటి సరఫరా లేకపోవడం చాలా దురదృష్టకరమని విమర్శించారు. మంచినీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు సమంత అధికారులు దృష్టి సారించాలని కోరారు అదేవిధంగా పట్టణ సమీపంలోని కాగ్నా నది జీవనది కాబట్టి భగీరథ అంటే ఎక్కడి నుంచో వచ్చేనీరు. పక్కనే ఉన్న కాగ్నా నది నుంచి పూర్వం ఎలాగా ఉండెను అదేవిధంగా పంపుసెట్ల ద్వారా తాండూర్ నియోజకవర్గం మొత్తము తాండూర్ పట్టణం మొత్తం కాగ్నా నది ద్వారా పునరుద్ధరించి నీటి సరఫరా చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ముందల డ్రైనేజీ వ్యవస్థ పునరుద్యోగించలేదు కావున త్వరితగతిన పునరుద్ధరించాలని విద్యార్థులకు ఉద్యోగులకు రోగులకు పాదాచార్లకు అందరికీ ఇబ్బంది అవుతుంది. త్వరగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరింకరించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన రహదారులలో లైట్ సే లేవుకునే దగ్గర ఉన్న లైట్లు కూడా వెలగడం లేదు కొన్ని దగ్గర కాబట్టి లైట్ల పైన కూడా చర్యలు తీసుకోవాలని పునరుద్ధీకరించాలని పట్టణంలోని దాదాపు అన్ని రోడ్లు కూడా దెబ్బతిన్నాయి గుంతల మయం బురదమయంగా అయ్యాయి కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పలు సమస్యలపై స్పందించి చర్యలు తీసుకోవాలని చెప్పేసి మున్సిపల్ శాఖను మున్సిపల్ కమిషనర్ గారిని మున్సిపల్ చైర్మన్ గారిని అదేవిధంగా శాసనసభ్యులు మనోహర్ రెడ్డిని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు గాజుల శాంత కుమార్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, తాండూరు అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ , పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి చందు, గీతా సెల్ ప్రభాకర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు వడ్డే సాయిలు పాల్గొనడం జరిగింది

### ప్రజలను రోగాల బారిన పడేస్తున్న

## ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌ను ఎత్తేయాల్సిందే..

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, ఆగస్టు 20 (జనంసాక్షి) :** శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ కి సమస్త ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్లో లారీలకొద్దీ చెత్తను డంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు. ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, జమ్మిగడ్డ, ఆదర్శనగర్, చర్లపల్లి, కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఏ నవీన్ గౌడ్, బద్రుద్దిన్, రామకృష్ణ, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ మేయర్‌కు రాఖీకట్టిన బ్రహ్మాకుమారీలు





**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక బ్రహ్మాకుమారులు సోదరీమణులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డికి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో రాఖీలు కట్టారు. బ్రహ్మాకుమారుల సోదరీమణులు మాట్లాడుతూ.. రాఖీ పండుగ ఆధారంగా పరస్పర విశ్వాసం, ఆత్మీయతను పెంపొందించే సాంప్రదాయంగా నిలిచిందన్నారు.



## రాజీవ్ గాంధీకి నివాళులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ఒక శక్తివంతమైన దార్శనికుడు, దేశాభివృద్ధికి నూతన దిశా నిర్దేశకులని, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కలలు ఆలోచనలు దేశ ప్రగతికి దోహదపడ్డాయని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, భారతదేశం ఉన్నత స్థాయిలో నిలవాలని సంకల్పిద్దామని పిలుపునిచ్చారు.

## అప్రమత్తంగా ఉండండి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హుస్సేన్ సాగర్ గేట్ల వద్ద జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో తనిఖీ చేసిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో నాలాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న కొన్ని రోజులు భారీ వర్షాలు కురువనున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి ఎస్ఇ శంకర్ రావు, డిఈ జగదీష్, ఏఈ జ్యోతిర్మయి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బొమ్మ శరత్ గౌడ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధికార ప్రతినిధిగా బొమ్మ శరత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీ లో చురుగ్గా ఉన్న బొమ్మ శరత్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఉద్యమ సమయంలో నాటి ప్రభుత్వం అనేక కేసులు పెట్టి ఆయనను వేధించింది. గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకుగాను కేసులు ఎదుర్కొన్నారు. గతంలో బొమ్మ శరత్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కూడా పనిచేశారు. రాష్ట్ర అధికారి ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా బొమ్మ శరత్ గౌడ్ మాట్లాడుతూ... తనకు ఈ బాధ్యత అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందే విధంగా తాను శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి అ నాయకత్వంతో కలిసి ముందుకు నడుస్తానని చెప్పారు. దేశానికి జనరంజక, సుస్థిర పరిపాలన అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

## టీఎన్జీవో జిల్లా కార్యవర్గం రద్దు సిగ్గుసిగ్గు


- టీఎన్జీఓస్ కేంద్ర సంఘం తీరు సిగ్గుచేటు
- ఉద్యోగ సంఘానికి తలవంపులు తెచ్చిన రాష్ట్ర నాయకత్వం
- టీఎన్జీవో ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ఆగ్రహం



**ఖమ్మం (జనంసాక్షి) :** ప్రతిష్టాత్మకమైన టీఎన్జీఓస్ ఆత్మగౌరవాన్ని టీజీఓ సంఘ నాయకుడి కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన కేంద్ర నాయకత్వం 8 నెలలుగా యూనియన్ కార్యాలయంపై దాడిచేసి తాళాలు వేసిన నిమ్మకునీరెత్తినట్లు ఉన్న కేంద్ర నాయకత్వం ఎవరైతే సంఘ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారో, ఎవరికైతే కనీసం జిల్లాలో సంఘ ప్రాథమిక సభ్యత్వం లేదో వారికీ అడ్ హాక్ కమిటీ పేరుతో దొంగచాటుగా ఖమ్మం యూనియన్ తాళాలు అప్పచెప్పటం ఏ సంఘం బైలాలో ఉందని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు అఫ్జల్ హసన్ ప్రశ్నించారు. ఎలెక్టెడ్ జిల్లా బాడీని పదవీ కాలం పూర్తి అవ్వక ముందే రద్దుచేసే అధికారం కేంద్ర సంఘనికి ఉందా అన్నారు. ప్రస్తుత కార్యవర్గం ఆధ్వర్యంలోనే కొత్త కార్యవర్గం ఎన్నిక జరపాలనే బైలా తెలియదా? అసలు వారికి సంఘం బైలా తెలుసా? రాష్ట్ర నాయకత్వ ప్రతిష్టను బజారున పడేసిన నాయకత్వ తీరును టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షులు అఫ్జల్ హసన్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి నిర్మించుకున్న దేవాలయం లాంటి యూనియన్ కార్యాలయంపై దాడులు చేసి తాళాలేసినవారి చేతిలో దొంగతనంగా సంఘాన్ని అప్పగించటం చీమలు పెట్టిన పుట్టల్లో పాములు దూరినట్టుగా ఉందన్నారు. ఉద్యమాల ఉగ్గుపాలతో రూపుదిద్దుకుని, వీరోచిత తెలంగాణ పోరాట స్ఫూర్తిని దేశం నలుదిశలా చాటి, ఉద్యోగుల హక్కుల గళమైన టీఎన్జీఓస్ ఉద్యమ ప్రస్థానాన్ని, యూనియన్ ఆత్మ గౌరవాన్ని ఈరోజు నవ్వుల పాలు చేశారని ఆరోపించారు. ఒక చారిత్రక నేపథ్యం ఉన్న యూనియన్ భవనంలోకి దొంగల్లా చొరబడటం ఎంత వరకు సమంజసమని టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శిస్తోందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కార్యాలయాన్ని పోలీసుల అండతో తాళాలు తీయించి ప్రెస్ మీట్‌కు పోలీసుల సహకారం తీసుకోవడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. జిల్లా మంత్రుల పేరు వాడుకోవడంతో పాటు వారి పేరును బద్నాం చేస్తూ మంత్రులను ఉద్యోగులకు దూరం చేస్తున్న చర్యలు దారుణమైన ఘటనగా ఆయన అభివర్ణిస్తున్నారు.

## మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌కు భారతీయ సినిమాలు

### ఈ ఫిల్మ్ వీక్ ఈనెల 23-28 వరకు.. ప్రదర్శించనున్న 18 భారతీయ సినిమాలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్ లో భారతీయ సినిమాలు సందడి చేయనున్నాయి. ఈ ఫిల్మ్ వీక్ ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు జరగనుంది. ఈ ఈవెంట్ రష్యా రాజధాని మాస్కోను సినిమాటిక్ హబ్‌గా మారుస్తుంది. ఈ ఫెస్టివల్‌లో 18 భారతీయ సినిమాలు కనువిందు చేయనున్నాయి. భారతీయ చలన చిత్ర పరిశ్రమ నుంచి అనేక మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. మాస్కో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్, ఏజెన్సీ ఆఫ్ క్రియేటివ్ ఇండస్ట్రీస్ ద్వారా ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. సృజనాత్మకత, వృత్తి పరమైన పరిచయాలు, సినిమా రంగంలో సహకారాన్ని విస్తరించడం లక్ష్యం. భారతదేశం, చైనా, టర్కీ, ఇరాన్, ఈజిప్ట్, థాయ్‌లాండ్, సీఐఎస్ దేశాలతో సహా 40 పైగా దేశాల నుంచి విశిష్ట ప్రతినిధులు రానున్నారు. భారతీయ చిత్రాలతో పాటు మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో 300 పైగా ప్రదర్శనలు ఉంటాయి.

## ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, ఆగస్టు20(జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ ముస్లిం మైనారిటీ సోదరులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే చోరవతో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన మాట ప్రకారం స్మశాన వాటిక విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను వ్యక్తిగతంగా కలిసి స్మశాన వాటికకు భూ స్థలానికి కేటాయించాలి అని కలెక్టర్ ని పలు మార్లు కోరడంతో, ఇట్టి స్మశాన వాటిక స్థలం కోసం భూమిని జిల్లా కలెక్టర్ మణికొండ మున్సిపాలిటీ నెక్నపూర్ గ్రామం సర్వే నెంబర్ 44 లో 5 ఎకరాల భూమి స్థలాని జీల్లా కలెక్టర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీ సోదరులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. అలాగే మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ల ప్రత్యేక చొరవతో స్మశాన వాటిక కేటాయింపు పై ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు బుదోళ్ల శ్రీరాములు , ఏర్పుల కుమార్, శ్రవణ్, ఘంగాధర్, ఆరిఫ్ మైనారిటీ నాయకులు సాయ్యద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ అమీర్, మహమ్మద్ అజాహార్, మహమ్మద్ అమ్మద్, మహామ్మద్ అలీ, అక్బర్ ఖాన్, పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ



కొడంగల్ ఆగస్టు20(జనం సాక్షి) : మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత కొడంగల్ పట్టణ కేంద్రంలో తొలిసారిగా పున్నం చేంద్ లాహోటి నివాసం ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మహబూబ్ నగర్ డీకే అరుణ మాట్లాడుతూ ముందుగా గెలుపు కోసం సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కోసం నియోజకవర్గంలో అనేక అంశాలు రోడ్లు. విద్యా. వైద్యం అదేవిధంగా గ్రామాలలో పేదలకు ఇండ్లు, పాఠశాలలో మౌలిక వసతులు హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి లక్ష్యంగా యువతకు, మహిళా సంఘంల అభివృద్ధి కొరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి వలసలు ఎక్కువ వెళ్తారు కావున వలసలను నియంత్రించడానికి చేపట్టినటువంటి అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలలో బీమా,కోయిల్ సాగర్, నెట్టెంపాడు ,కల్వకుర్తి ,ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో ప్రస్తుతం నాగర్ కర్నూలు జిల్లాలో ఇరిగేషన్ అందించగలుగుతున్నారు. అదేవిధంగా నియోజకవర్గాలకి తాగునీటి అందించాలని అనే లక్ష్యంతో ఆనాడు జూరాల ప్రాజెక్టు నుండి మక్తల్,నారాయణ పేట్, షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, దేవరకద్ర పక్కల రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి దీనికి పాలమూరు- రంగారెడ్డి అనే పేరు పెట్టింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ సర్వే పూర్తి అయిన వెంటనే అవసరమైన భూసేకరణకు కేంద్ర ప్రభుత్వము పూర్తిగా సహకరిస్తుంది అన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- విద్యా సంస్థలకు సెలవుల పై కలెక్టర్లదే నిర్ణయం
- పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి
- 23, 24 తేదీల్లో నూతన "రెవెన్యూ" ముసాయిదాపై జిల్లాల్లో వర్క్ షాప్ లు.
- ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్
- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20 (జనంసాక్షి) :** రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం - 2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లతో మంగళవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు. గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది, లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

జిల్లా కలెక్టర్లు ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రతి కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ విధమైన సహాయం కావాలన్న సిఎస్ ను కాని నన్ను కాని ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టం 2024 పై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో ప్రజా అభిప్రాయ సేకరణ జరపాలని ఇందులో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ఆయా జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.



ధరణి సమస్యలపై గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తులతో పాటు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులను వచ్చే పదిరోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలను తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దరఖాస్తుల పెండింగ్ అధికంగా ఉందని, ఈ జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ను ఆదేశించారు.

లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే లే అవుట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలి. ఎల్ఆర్ఎస్ క్షేత్రస్థాయి తనిఖీల కోసం స్పెషల్ టీమ్ లతో పాటు హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేసుకోవాలి. మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించాలని సీఎస్ కి సూచించారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద మొదటి దశలో వంద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఇందులో ఎదురయ్యే మంచి చెడులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో 2020 లో ఎల్ఆర్ఎస్ కోసం దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.

**అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం...**

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టురు గౌతం మాట్లాడుతూ.. నిన్నటి నుండి జిల్లాలో 5 సెం.మీ వర్షం కురిసిందని, జిల్లాయంత్రాంగం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకలుకండా అవసరమైన చర్యలు తీసుకున్నారన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో 13 మున్సిపాలిటీలలో భారీ వర్షం పడిందని, వర్షం నీరు ఎక్కడా నిలువకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నూతన రెవెన్యూ చట్టం -2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై విధులు నిర్వహించడానిక డిప్యూటేషన్ పై ఉన్న సిబ్బందిని జిల్లాలో విధులు నిర్వహించడానికి కేటాయించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధిక గుప్తా (ఎల్.బి), డిఆర్ఓ హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

### వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 20 (జనంసాక్షి) :** ఓవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశానికి అన్వయిస్తూనే మరోవైపు యువతరానికి రాజకీయ పెద్దపీట వేసింది భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీనేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. భారతదేశ ఏడవ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని చందానగర్ జాతీయ రహదారిపై గంగారం వద్ద ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ విగ్రహానికి మంగళవారం రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జేరుపాటి జయపాల్ తో కలిసి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్, జేరిపాటి జైపాల్ మాట్లాడుతూ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు, భారతదేశ ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈరోజు ఐటిలో హైదరాబాద్ నగరం నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ నాడు ఎంతో ముందు చూపుతో తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్య తరువాత రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల



వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వ్యవహరించిన తీరు, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకోసం చేసిన సేవలు ఈరోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రాణించేలా దోహదపడుతున్నాయన్నారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం, పంచాయతీరాజ్, టెలికాం, ఐటీ విప్లవం మరియు స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడంవంటి బహుళ సాధికారత ద్వారా 21వ శతాబ్దంలో భారతదేశం దశా దిశను మార్చడం జరిగిందని, దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పునరుద్ఘాటించారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

## సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్



**మహేశ్వరం, ఆగస్టు 20 (జనంసాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రవిరాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సూర్యగిరి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఈ తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ ని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ని, రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం బోనాల ఘటాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రావిరాల గ్రామ ప్రజలకు సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, బరిగల రాజు గౌడ్, మహేందర్ ముదిరాజ్, బోధ యాదగిరి రెడ్డి, జైరాజ్, జపాల సుధాకర్, రాజమౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కాటం భాస్కర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగల రాకేష్ గౌడ్, కొంతం జంగారెడ్డి, రవి నాయక్, బిజెపి, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోల్‌కతా తరహా ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

## వక్కలంక శ్రీనివాసరావు



**మహేశ్వరం, ఆగస్టు 20 (జనం సాక్షి) :** కలకత్తాలో వైద్య విద్యార్థిని పై అత్యాచారం తరహా సంఘటనలు చోటు చేసుకోకుండా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. డాక్టర్లు నర్సులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కోల్ కత్తా వైద్య విద్యార్థి పై దారుణానికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సి ఈ ఐ కేసు నువేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడిని వెంటనే శిక్ష పడిన చర్యలు చేపట్టాలని కోరారు.ఉస్మానియా, గాంధీ, ఆసుపత్రుల ప్రిన్సిపల్ ఆసుపత్రులు సూపరిండెంట్లకు డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్లు వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను అందిస్తున్న వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వైద్యులు నర్సులు వైద్య సిబ్బంది భద్రత సంరక్షణకు సంబంధించిన అంశాలను పొందుపరిచిందని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల రక్షణ భద్రతపై ఇప్పటికే షీ టీమ్స్ కఠినంగా వ్యవహరిస్తున్నాయని టీ జూడ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిలో భాగంగా వర్క్ స్టేషన్లలో మహిళా డాక్టర్ల భద్రతకు తీసుకోవలసిన అంశాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పశ్చిమ బెంగాల్( కలకత్తా లో) వైద్య విద్యార్థిని అత్యాచార ఘటన అనంతరం రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోండి

## కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




**ఎల్బీనగర్,ఆగష్టు20 (జనం సాక్షి) :** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన దోమల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమం లో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దోమల వల్ల ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారని. ప్రజలను ప్రభావితం చేసే దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై దృష్టి పెట్టడమే దీని లక్ష్యంఅని . ప్రజలను ప్రభావితం చేసే అనేక ప్రాణాంతక వ్యాధులకు దోమలు ప్రధాన వాహకాలు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు జికా వైరస్, వెస్ట్ నైల్ వైరస్, చికున్‌గున్యా వైరస్, డెంగ్యూ మలేరియా మానవులకు వ్యాప్తిచేస్తాయని , దోమలను నివారించా లంటే ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని శు భ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి రాగమ్మ బదిలీ ఘనంగా వీడ్కోలు సన్మానం



**మొయినాబాద్,20(జనం సాక్షి):**సుదీర్ఘ కాలం మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహించి రైతులతో మమేకం అయి సేవలు అందించిన వ్యవసాయ అధికారి రాగమ్మ బదిలీ కావడంతో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. బదిలీ కావడంతో సన్మానం చేయడానికి రైతులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు, అభిమానులు తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీడ్కోలు సన్మాన కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి సము ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సంధ్య, ఎంఈవో వెంకటయ్య, ఏఈవోలు కుమార్, సునీల్, ఫర్టిలైజర్ డీలర్లు బాల్రెడ్డి, నీరంజన్రెడ్డి, భానుప్రతాప్ గౌడ్, రంగారెడ్డి, కొమురయ్యలు బహుమతి ప్రధానం చేసి శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు శ్రీరాంనగర్ సర్పంచ్లు ప్రభాకర్రెడ్డి, టీ మాణెయ్య, సీనియర్ నాయకులు మాసుల నీలకంతం, కాశీంబౌలి మాజీ సర్పంచ్ జి మహేందర్రెడ్డి, తోలుకట్టా మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మోత్కుపల్లి మాజీ సర్పంచ్ కె రత్నం, సీని నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్యగౌడ్, మర్రి రవీందర్రెడ్డి, రైతులు వీరప్ప, బస్వరాజులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రోడ్డుపై గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



**చేవెళ్ల, ఆగస్టు 20(జనంసాక్షి)** మండ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ సమీపంలో ఉన్న గుంతలను మంగళ వారం చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు పూడ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశం ఆధ్వర్యంలో కంకర డస్ట్ రోడ్డుపై పోయించి జేసిబి సహాయంతో పూడ్చి వేయించారు. దీనిపై ప్రయాణి కులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ



**మొయినాబాద్,20(జనంసాక్షి) :** నిరుపేదలకు అండగా నిలిచి అందరికి ఆపద్బాంధవుడిగా వెలిగిన స్వర్గీయ రాజీవ్ గాంధీ అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మంగళవారం భారతమాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని హిమాయత్నగర్ చౌరస్తాలో గల రాజివ్ గాంధీ విగ్రహానికి గౌరీ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు షాబాద్ దర్శన్, మోత్కుపల్లి రాములు, నాయకులు దారెడ్డి కృష్ణారెడ్డి, అంజనేయులుగౌడ్, వెంకట్రెడ్డి, రాములు, మర్రి రవీందర్ రెడ్డి, నర్సింగ్రావు, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ




**మొయినాబాద్,20(జనం సాక్షి):**దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పామెన జ్యోతిభీమ్భరత్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గంలోని మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి జ్యోతిభీమ్భరత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్కట్ చేసి ప్రజలకు తినిపించారు. ఆమె మాట్లాడుతూ ఆధునిక, సాంకేతిక విప్లవానికి ఆగ్యుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారతదేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన ఘటన ఆయనకే దక్కిందన్నారు. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాందిపలికింది. సైన్స్ అండ్ టెక్నాల జీకి పెద్ద పీఠ వేస్తు పలు సంస్కరణలు తీసుకువచ్చిన సాంకేతిక వీరుడని కొనియాడారు. అభివృద్ధి దిశగా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లిన మహనీయుడు గొప్ప వ్యక్తి స్వర్గీయ భారతరత్న రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మహిళలకు పెద్దపీఠ వేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలు ఉండగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి మహిళలు రుణపడి ఉంటారని తెలిపారు. మహిళా రంగానికి మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పుష్పలత, చేవెళ్ల బి-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్యశ్రీరెడ్డి, చేవెళ్ల నియోజవర్గం మహిళా నాయకురాలు శైలజాఆగిరెడ్డి, సమతవెంకట్రెడ్డి, కావ్య, అమృత, పుష్పమ్మ, చమంత, లక్ష్మి, అండాలు, లత, సరస్వతీ, సుజాత, వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్బంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ దగ్గర, మూసాపేట డివిజన్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర, బాలానగర్ డివిజన్ పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా కార్యదర్శి పుష్పా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా నిర్మూలనకు నడుంబిగిద్దాం

## ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

**కాప్రా, ఆగస్టు 20 (జనంసాక్షి) :** ప్రపంచ దోమల దినోత్సవంని పునస్కరించుకొని జీహెచ్ యంసీ యల్ బి నగర్ జోన్ కాప్రా సర్కిల్ ఎంటమలాజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ కార్యాలయం నుండి రాధిక చౌరస్తా, ఈసీఐఎల్ మీదుగా దోమ కాటు వ్యాధుల నివారణ పై అవగాహనా ర్యాలీని కాప్రా సర్కిల్ ఉప కమీషనర్ ముకుంద రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంటమాలజి ఎఈ డి.రమేష్ మాట్లాడుతూ..
సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ మిలిటరీ వైద్యుడు హైద్రాబాద్ లో గల బేగంపేట లో దోమల పై అనేక ప్రయోగాలు చేసి 1897లో ఆగస్ట్ 20వ తేదీన దోమల ద్వార, మలేరియా వ్యాధి మనుషులకు వ్యాపిస్తుందిని తనప్రయోగాల ద్వార ప్రపంచానికి తెలియజేశారు. ప్రయోగాలతో నోబెల్ బహుమతి కూడా లభించింది.ఆగస్టు 20న ప్రతియేట ప్రపంచ దోమల దినోత్సవంగా, ప్రపంచం అంతా నిర్వహించుకుంటారని ఏఈ రమేష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం శానిటేషన్ విభాగం సిబ్బందిచే దోమలు అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు వాటి






అభివృద్ధి నిరోధించుటకు కావలసిన చర్యలు, దోమల వలన వ్యాపించే వ్యాధులు, దోమకాటు భారీ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు, ఇంటి పరిసరాలలో వర్షపు నీరు లేదా ఇతర నీరు నిలవకుండా టైర్లు, పగిలిన కుండలు, పగిలిన బకెట్లు, కొబ్బరి చిప్పలు, లాంటి వాటిలో వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉంది. కావున రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని తొలగిస్తూ ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించవలసినదిగా దోమతెరలు వాడవలసినదిగా, కిటికీలకు డోర్లకు మెష్ ఏర్పాటు చేసుకొని, దోమల బారిన పడకుండా తద్వారా మలేరియా, డెంగ్యూ, లాంటి ప్రాణాంతక విష జ్వరాల బారిన పడకుండా సీజనల్ డిసీజెస్ బారిన పడకుండా, మనల్ని మనము కాపాడుకోవలసిందిగా ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వారికి స్నేహితులకు కూడా తెలియజేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, డిపిఓ దామోదర్ రెడ్డి, ఎంటమాలజీ విభాగం సానిటరీ సూపర్ వైజర్ లు సుదర్శన్, ఎంటమాలజీ సూపర్ వైజర్ లు కనకయ్య, నరేందర్ రెడ్డి, నర్సింహా గౌడ్ ఈఎఫ్ఏ అనిల్, ఎంటమాలజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఐఏఎస్‌ల నియామకం అంటే రిజర్వేషన్లకు తూట్లు పొడిచినట్లే..

## కేంద్ర విధానం పట్ల జెఎన్టియుహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేత ఎరవెల్లి జగన్ ఆగ్రహం



**కూకట్‌పల్లి ఆగష్టు 20(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేసే 45 మంది ఐఏఎస్ లను తనకు అనుకూలమైన ప్రైవేటు వ్యక్తులచే భర్తీ చేయడం ఎస్సీ ఎస్ టి బీసీల రిజర్వేషన్లకు తూట్లు పొడిచినట్లే అవుతుందని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేత ఎరవెల్లి జగన్ అన్నారు.లేటరల్ ఎంట్రీ విధానాన్ని అడ్డుకుంటామని హెచ్చరిక చేశారు. లెటరల్ ఎంట్రీ ద్వారా కేంద్ర మంత్రిత్వ శాఖలోని అత్యున్నతమైన, జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ వంటి 45 పోస్టులను నింపడం వలన రిజర్వేషన్ కోటాలో గల ఎస్సీ ఎస్టీ బీసీలు ఆ ఐఏఎస్ క్యాడర్ గల పోస్టుల కోసం సంవత్సరాలుగా యూపీఎస్సీ పరీక్ష కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల ఆశలకు గండి కొట్టినట్లు అలాగే రాజ్యాంగం పై దాడిగా అభివర్ణించారు. యువత హక్కులను దోచుకోవడమే రిజర్వేషన్ అంతం చేయడమే మోడీ హామీ అని, ఈ లెటరల్ ఎంట్రీ ద్వారా ఐఏఎస్ ల నియామకం జరిగితే సామాన్య ప్రజలు కేవలం కేంద్ర ప్రభుత్వ శాఖలలో క్లర్కులు, ప్యూన్లకు మాత్రమే పరిమితం అవుతారన్నారు. ఇది ఒక రకంగా వెనుకబడిన దళిత మైనార్టీ వర్గాల రిజర్వేషన్, వారి హక్కులను లాక్కోవడంతోపాటుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చోటు ఇవ్వకపోవడమేనని ఆరోపించారు. ఐఏఎస్ లను యుపిఎస్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తే కనీసం 23 మంది ఎస్సి, ఎస్టీ, బీసీ లకు న్యాయం జరుగుతుందని కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ లెటరల్ ఎంట్రీ విధానాన్ని విరమించు కోవాలని, లేనిచో దేశంలో ఉన్న అన్ని యూనివర్సిటీల ఐక్యం చేసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 20 (జనం సాక్షి):**జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్, దరఖాస్తు లను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు టీం మెంబర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహనా కల్పిస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము కాన్ఫరెన్సు హాలు నందు మున్సిపల్ కమిషనర్లు , ఆర్ ఐ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ టీం మెంబర్లు యాప్ ద్వారా ఏవిదంగా వెరిఫికేషన్ చేయాలనే విదానాన్ని పి పి టి ద్వార అవగాహనా కల్పించారు. వెరిఫికేషన్ మెంబర్లు రేపటి నుండి ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ ప్రారంభించాలని ఆదేశించారు. వెరిఫై చేసిన రిపోర్ట్ ను యాప్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్,లింగ్యా నాయక్ , మున్సిపల్ కమీషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, బలరాం నాయక్, మాధవి, ఆర్ఐలు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

**శామీర్‌పేట్ (జనం సాక్షి ):** మాజీ ప్రధాన మంత్రి భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధి దేవరయాంజాల్ లో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు విజన్ 2020 కార్యక్రమాన్ని ప్రారంభించి, సాంకేతికత, కంప్యూటరైజేషన్ మరియు టెలికమ్యూనికేషన్‌లను రాజీవ్ గాంధీ నొక్కిచెప్పారని,18 సంవత్సరాలకి ఓటు హక్కు కల్పించి యువత కౌమర దశ దాటగానే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని గొప్పగా సంకల్పించిన సంస్కర వాది,73,74 రాజ్యాంగం సవరణల ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా నిధు లను అందజేసి గ్రామాలు అభివృద్ధి చేందాలని ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి,యువకులకు అనేక ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు, చట్టసభలలో మరియు స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు.అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని,పేద ప్రజల కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య చేయించుకునే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ ఏర్పాటు చేశారని పొగిడారు.ఈ కార్యక్రమములో మాజీ ఉపసర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు భీమిడి కొండల్ రెడ్డి,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీశ్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్ర బోయిన రామ్ చందర్ యాదవ్,మున్సిపల్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్,మున్సి పల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి,వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలగామ జగన్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉద్దమర్రి గ్రామ పరిధిలో విద్యుత్ అంతరాయం

**శామీర్ పేట (జనంసాక్షి) :** నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏఈ సురేందర్ మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్ధమర్రి విద్యుత్ సబ్ స్టేషన్ లో 11కేవీ స్నేహ పౌల్ట్రీ ఫారం ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు ఉద్దమర్రి గ్రామానికి, స్నేహ పౌల్ట్రీ ఫారంలతో పాటు పలు ఇండస్ట్రీస్ కు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కెవి ఎల్లగూడ ఫీడర్ మర మ్మత్తుల కారణంగా ఎల్లగూడ గ్రామం, వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని శామీర్ పేట విద్యుత్ ఏఈ కోరారు.



# లోతట్టు ప్రాంతాల్లో చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు పర్యటన

**కీసర, ఆగష్టు 20 (జనంసాక్షి) :** భారీ వర్షాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ.. వరద పరిస్థితిని తెలుసుకుని, అప్రమత్తంగా ఉన్నామని.. అధికార యంత్రాంగం అంతా జనంలోనే ఉన్నారని చైర్మన్ చంద్రారెడ్డి వెల్లడించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఎక్స్ రోడ్, బిఎంఆర్ ఎన్క్లేవ్, రాంపల్లి చర్లపల్లి రోడ్డు, శిల్పనగర్, సాయి సంజీవని నగర్, బిబిసి కాలనీ ప్రాంతాల్లో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మంగళవారం కమిషనర్ రాజేంద్ర కుమార్ తో కలిసి పర్యటించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మున్సిపాలిటీలోని పలు కాలనీలు నీట మునగడంతో, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ.. మున్సిపాలిటీ లోని పలు వార్డులలో నిలిచిపోయిన వరద నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 9640010053 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సుమిత్ర, మున్సిపల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



